COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం : విజయవాడ
తేది : 10.09.2015

# అక్రమ అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి.
**- సి.పి.ఐ(యం)**

విజయనగరం జిల్లాలో "తోటపల్లి బ్యారేజ్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా సిపిఐ(యం) మరియు రైతు నాయకులను అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్రకమిటి తీవ్రంగా ఖండిస్తున్నది. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

తోటపల్లి నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రాజెక్టు క్రింద కాల్వలు పూర్తి చేయాలని ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞాపన పత్రం సమర్పించాలని ప్రాజెక్టు నిర్వాసితులు, రైతు సంఘాలు నిర్ణయించుకున్నాయి. వారికి అనుమతి ఇవ్వకపోగా అర్ధరాత్రి ఇళ్ళనుండి సిపిఐ(యం) మరియు నిర్వాసితుల నాయకులు బి.రమణ, బి.దాసు, సదానందంలను అరెస్టు చేశారు. ఈ రకంగా అరెస్టు చేయడం అత్యంత గర్హనీయం. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేయడానికి అవకాశం లేకుండా వ్యవహరించడం సిగ్గుచేటు.

అరెస్టులను నిరసిస్తూ విజయనగరంలో కలెక్టర్ కార్యాలయం వద్ద రాస్తారోకో చేస్తున్న సిపియం మరియు ప్రజాసంఘాల నాయకులనుకూడా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి టి. సూర్యనారాయణ, జిల్లా నాయకులు శంకర్రావు, నారాయణరావు, అప్పలస్వామి ఉన్నారు.

తోటపల్లి నిర్వాసితులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని ప్రాజెక్టు క్రింద కాల్వలను పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వం నిర్భంధం విడనాడి అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలి.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి